నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
21 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం కృషి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో పశువుల ఆరోగ్య సంరక్షణ, ఉత్పాదకాలు పెంచటానికి, వ్యాధులు నియంత్రించడానికి, పశు పోషకులకు పశుసంవర్ధక శాఖ సేవలను మరింత చేరువ చేయాలన్నా లక్ష్యంతోనే ప్రతి గ్రామంలో పశుఆరోగ్య శిబిరాలను, అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలను సోమవారం తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు , రాష్ట్ర సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) , గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం , ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, రాష్ట్ర పశుగణాభివృద్ధి సీఈఓ ఎం శ్రీనివాసరావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పశువైద్య శిబిరంలో వైద్యసేవలను మంత్రులు ప్రారంభించి, గొర్రెలు, గేదెలకు నట్టల నివారణ వాక్సినేషన్ వేసి, న్యూట్రిషన్ మల్టీ మిక్చర్ పశువుల దాణా ప్యాకెట్లను పశుపోషక రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయంతో పాటు పశు పోషణ చాలా ముఖ్యమని అన్నారు. గతంలో 2014-19 ప్రతి జన్మభూమిలో కార్యక్రమంలో పశువుల సంరక్షణ, పశుగణాభివృద్ధికి పశు సంవర్ధకశాఖ ద్వారా ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు నూరుశాతం వ్యాక్సిన్లు, అవసరమైన వైద్యపరీక్షలు అందించారన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా వీటిని నిలిపివేసి పశు సంవర్ధక శాఖను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పశుపోషకులకు మేలు చేయలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,200 గ్రామాల్లో జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతిరోజు మండలంలోని రెండు గ్రామాల చొప్పున పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు వ్యాక్సిన్లు వేయటంతో పాటు, పశువులకు పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్యచికిత్సలను అందించటం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించటం జరిగిందన్నారు. దీని వలన 45 లక్షల పశుపోషణ రైతులకు మేలు జరుగుతుందన్నారు. పశు గణాభివృద్ధికి పశుపోషకులను పోత్సహించేందుకు **మిగతా 3వ పేజీలో**

- పశుసంవర్ధక శాఖ సేవలను విస్తృత పరచాలి
- పశు వైద్యానికి అధిక ప్రాధాన్యత
- మత్స్య కార్మికులకు చేయూత
- పశు పోషణ పై రైతులు దృష్టి పెట్టాలి
- రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి వెల్లడి





# నరకానికి నకలు ఈ రహదారి..!

## అస్తవ్యస్తంగా మారిన రహదారి - దుగ్గిరాల- రేవేంద్ర పాడు రోడ్డు పై ప్రయాణం దుర్భరం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** తెనాలి – మంగళగిరి రహదారిలో దుగ్గిరాల నుండి రేవేంద్రపాడు వరకు ఉన్న ప్రధాన రోడ్డు అస్తవ్యస్తంగా మారి రిపేర్లకు నోచుకోక అలిగి అటకెక్కి నలిగి నలిగి గుంటలు కు చోటు చేసుకోవడంతో ఆ మార్గం గుండా ప్రయాణించేందుకు వాహనదారులు బాటసారిలు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దుగ్గిరాల నుండి అతి తక్కువ కిలోమీటర్ల వరకు దూరంగా ఉన్న రేవేంద్రపాడు వరకు గల రహదారి మార్గంలో తుమ్మపూడి గ్రామము నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం రోడ్డుపై గుంతలుపడి రెండు మూడు లేయర్లు లేచిపోయి ప్రయాణానికి అనుకూలంగా లేక పలు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాల సైతం ప్రయాణించేందుకు బహు కష్టకరమవుతుందని వాహన యజమానులు లబోదిబో మంటున్నారు. కనీసం ఈ రహదారిపై ప్రజాప్రతినిధులు, అధికారులు అనునిత్యం ప్రయాణిస్తున్నప్పటికీ రహదారిపై దృష్టి పెట్టకపోవడమేమిటం. టూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంక్రాంతికి గుంతలు లేని రోడ్లు పై ప్రయాణించి సొంత గ్రామాలలో సంక్రాంతి సంబరాలు చేసుకుంటారని వాగ్దానాలు వచ్చినప్పటికీ, ఆ వాగ్దానాలు నెరవేరక. ముందే సంక్రాంతి సంబరాలు ముగిసి ఉద్యోగ రీత్యా తమ తమ స్వంతగ్రామాలకు వెళ్లేందుకు కూడా రోడ్డు అణువుగా లేక పలు ఇక్కట్లకు గురవుతున్నా మంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుగ్గిరాల నుండి మోరంపూడి గ్రామం వరకు వరకు. తూతూ మంత్రంగా రోడ్డు వేశారని, మోరంపూడి **మిగతా 3వ పేజీలో**

# టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందిన గాలెయ్య

**నూజెండ్ల మేజర్ న్యూస్**

ఓ వైపు కోటి సభ్యత్వాలు దాటి దూసుకు పోతున్న తెలుగుదేశం పార్టీకి మరోవైపు శాశ్వత సభ్యత్వాలలోనూ నాయకులు, అభిమానులు పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటు కొంటున్నారు. ఆర్థిక స్తొమత ఉన్న వారు లక్ష రూపాయలు చెల్లించి కార్యకర్తల సంక్షేమానికి సహకరించాలని పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ పిలుపుతో శాశ్వత సభ్యత్వ నమోదులోను టీడీపీ దూసుకు పోతోంది. తాజాగా పార్టీ కోసం, పార్టీ పట్ల ఉన్న అభిమానంతో లక్ష రూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీలో శాశ్వతం సభ్యత్వం తీసుకున్న నూజెండ్ల మండలంలోని మృత్యుంజయపురం యూనిట్ ఇంచార్జ్ వడ్లమూడి గాలయ్యని శాలువా కప్పి సన్మానించిన ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, **మిగతా 3వ పేజీలో**



## పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతి అసోసియేషన్ అధ్యక్షులుగా నరసింహారావు



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతి అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మాచవరం గ్రామానికి చెందిన చిట్టిపోలు నరసింహారావు ఎన్నికయ్యారు. సోమవారం పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతుల అసోసియేషన్ కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఉపాధ్యక్షులుగా పులిపాటి దత్తు, ప్రధాన కార్యదర్శిగా జల్లెలముడి శ్రీకాంత్ (గురజాల) కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ను హృదయపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురుజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ రూల్స్ ప్రకారం మిర్చిని మార్కెట్లోనే రైతులు బస్తాలను దిగుమతి చేసి మార్కెట్లోనే విక్రయించాలని మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు కు తెలియ జేశారు. మార్కెట్లో వ్యాపారస్తులకు, రైతులకు మంచినీటి సౌకర్యం, అన్ని వసతులు కల్పించాలని మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావుకు తెలియజేశారు. నూతన కమిటీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పల్నాడు జిల్లా మిర్చి అసోసియేషన్ కమిటీకి అభినందనలు తెలిపారు.

## రత్నాల చెరువులో అక్రమ కట్టడాల కూల్చివేత



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని రత్నాల చెరువులో ఆక్రమణదారులు నిర్మించిన పలు అక్రమ కట్టడాలను నగరపాలక సంస్థ అధికారులు కూల్చివేశారు. రత్నాల చెరువు సర్వే నంబర్ 134లో పలువురు ఆక్రమణదారులు అక్రమ కట్టడాలను నిర్మించినట్లు నగరపాలక సంస్థ అధికారులు గుర్తించారు. నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ అధికారులు జెసిబి సహాయంతో రత్నాల చెరువులోని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. అక్రమ అక్రమణాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు నీటి కుంటలు ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ఆవశ్యకత నగర పాలక సంస్థ సిబ్బందిపై ఉందని కమిషనర్ అలీమ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సిబ్బంది, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ సిటీ ప్లానర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెదకాకాని,మేజర్ న్యూస్:- ఆంధ్రప్రదేశ్ కోట ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చే పడుతున్న గ్రామాలలో పొలాలు రీ సర్వే కార్యక్రమాన్ని పొన్నూరు నియోజ కవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండల పరిధి లోని అన్నమర్లపూడి గ్రామ ంలో సోమవారం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాపు సంఘం జిల్లా కన్వీనర్‌గా నాగరాజు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని కాపు సంఘం జిల్లా కన్వీనర్‌గా మండల పరిధిలోని కొప్పురావురు గ్రామానికి చెందిన యెర్రంశెట్టి నాగరాజు నియమితులయ్యారు. సోమవారం జాతీయ కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాపు సంఘ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్విని చేసుకుంటారని తెలియజేశారు.

# విజ్ఞాన్స్ లారాకు ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్

### 150 సిస్కో నెట్ వర్క్ కళాశాలల్లో మొదటి 10 స్థానాల్లో విజ్ఞాన్స్ లారా కాలేజీ



ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్‌ను సాధించిన కళాశాల ప్రిన్సిపల్‌ను, ఆయా విభాగాల డీన్లు, అధిపతులను అభినందిస్తున్న విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్ లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ఫణీంద్ర కుమార్ సోమవారం తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశావ్యాప్తంగా సిస్కో నెట్ ఎకాడ్ సంస్థతో 150 కళాశాలలు అనుసంధానమై ఉన్నాయని, అందులో కేవలం 13 కళాశాలలకు మాత్రమే ఈ పురస్కారం లభించిందన్నారు. వీటిలో విజ్ఞాన్స్ లారా ఒకటైనందుకు సంతోషముగా ఉందన్నారు. సిస్కో నెట్ ఎకాడ్ వారిచే నిర్వహించబడిన నెట్ వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామింగ్ మరియు ప్యాకెట్ ట్రేసర్ అనే అడ్వాన్స్డ్ కోర్సులలో విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 8600 సర్టిఫికెట్స్ సాధించినందుకు గాను ఈ పురస్కారం లభించినదని తెలియ జేసారు. సిస్కో కంపెనీ వారు వివిధ బహుళజాతి సంస్థల అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్డ్ టెక్నాలజీస్‌లో శిక్షణ ఇవ్వటం వలన ఉద్యోగ అవకాశాలు మెరుగు అవ్వటమే కాకుండా ఇంటర్న్‌షిప్‌లు మరియు అకాడమిక్ ప్రాజెక్ట్స్ చేయటానికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ లారా కళాశాలకు ఈ ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్ లభించినందుకు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య కళాశాల ప్రిన్సిపల్‌ను, ఆయా విభాగ డీన్లు, విభాగాదిపతులను, అధ్యాపకులను మరియు సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, మంత్రి పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రి నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.

# ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం

- ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన
- 10 నెలల పాటు కొనసాగనున్న స్క్రీనింగ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహమ్మారి పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుంచి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 2019-20లో రూ.217 కోట్లు ఖర్చు పెట్టగా, 2023-24 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్య ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

**ఎవరికి ఏ పరీక్షలంటే..**

ప్రాణాంతకమైన ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాలు పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు,




238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారులు (సిహెచ్‌ఓ), 3,944 మంది ఎఎన్ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయనున్నారు.

**53 లక్షల మందికి పరీక్షలు**

ఎఎన్ఎం, సిహెచ్‌ఓలు అసాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్‌బిఎస్, హిమోగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం విఐఏ పరీక్షలతో పాటు హెచ్ఐవి, హెచ్‌సివి, హెచ్బిఎస్ఏజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు.

**కీమో థెరపీ, రేడియేషన్**

ఈ కేంద్రాలలో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకు దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు. క్యాన్సర్ వ్యాధి సంపూర్ణ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కోరుతోంది.

# జగన్‌పై అమిత్ షా ఆరా! నియోజకవర్గాల పెంపు!!

## పలు అంశాలపై అమిత్ షా చర్చ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర జమిలి ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న వేళ ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన పైన ఫోకస్ చేస్తోంది. తాజాగా అమిత్ షా కు చంద్రబాబు ఇచ్చిన విందు సమావేశంలో మహిళా రిజర్వేషన్ అమలు.. నియోజకవర్గాల పెంపు అంశం చర్చ కు వచ్చింది. అదే సమయంలో అమిత్ షా మాజీ సీఎం జగన్ గురించి ఆరా తీయటం ఆసక్తి కరంగా మారింది.



**జగన్‌పై ఆరా**

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఏపీ పర్యటనకు వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన నివాసం లో అమిత్ షాకు విందు ఇచ్చారు. ఈ సమయంలో చంద్రబాబుతో అమిత్ షా అనేక అంశాల పైన చర్చించారు. జగన్ గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది. చంద్రబాబు నివాసం నుంచి ఇంద్రకీలాద్రి కనిపిస్తుండటం పైన అమిత్ షా ఆసక్తిగా గమనించారు. అదే సమయంలో జగన్ నివాసాలు.. రుషికొండ నిర్మాణం గురించి చర్చకు వచ్చింది. బెంగళూరులో జగన్ నివాసం గురించి లోకేష్ వివరించారు. జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా అంటూ షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారు.

**సమస్యల ప్రస్తావన**

అంతరాష్ట్ర నదీ జలాల సమస్యలు ఉన్నాయా అని అమిత్ షా ప్రశ్నించారు. దీనికి స్పందనగా ప్రస్తుతానికి అలాంటివి ఏమీ లేవని.. కానీ, కృష్ణానదికి సంబంధించే వివాదాలు తలెత్తే అవకాశం ఉందని సీఎం వివరించినట్లు తెలిసింది. ఎన్టీఆర్ కు భారత రత్న గురించి చర్చకు వచ్చిన సమయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఎన్నాళ్లు పనిచేశా రని అమిత్‌షా ఆరా తీశారు. కాంగ్రెస్‌కు తరుచూ ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతి ఉంది కదా అలాంటప్పుడు ఇక్కడ ఎక్కువకాలం ఎవరు పనిచేశారని అడగ్గా కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్కువ కాలం పనిచేయగా ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి ఆరేళు _ సీఎంగా ఉన్నారని చంద్రబాబు బదులిచ్చారు.

**నియోజకవర్గాల పెంపు**

ఇదే సమయంలో ఎన్డీఏ పార్టీల సమన్వయం.. జమిలి ఎన్నికల గురించి వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక..మహిళా రిజర్వేషన్ల అమలు.. పార్లమెంట్ స్థానాల పెంపు గురించి చర్చించారు. కాగా, ఏపీ పునర్విభజన చట్టం మేరకు ఏపీలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 నుంచి 225 కి పెంచాల్సి ఉంది. దీంతో..దీని పైన ఎలా ముందుకు వెళ్లాలనే అంశం పైన చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాల పైన చర్చకు వచ్చిందని.. ఏపీలో తరహాలోనే తెలంగాణలో నూ కూటమి కొనసాగింపు పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కాగా, త్వరలోనే ఢిల్లీలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

# పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకల నిర్మాణానికి, అధిక పాల ఉత్పత్తికి పశువుల దాణా కోసం శైలేష్ గడ్డి సాగుకు నిధులను అందించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే మరణించిన పశువులకు రూ.108 కోట్ల నష్ట పరిహారంను పశుపోషకులు అందించి ఆదుకోవటం జరిగిందన్నారు. భవిష్యత్తు లోను పశుపోషకులకు అవసరమైన అన్ని కార్యక్ర మాలు అమలు చేయటం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, పశుసంవర్ధకతో పాటు నీటిపారుదల, ఆర్ అండ్ బీ వంటి కీలకమైన రంగాలు అస్తవ్యస్తం చేయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి ప్రభుత్వ పాలన పరిస్థితి వెంటిలేటర్ పై ఉందని, గత ఏడు నెలలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దటంతో పాటు కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారంతో ఇప్పుడిప్పుడే ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విశాఖ పట్నం వచ్చిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, విజయవాడ వచ్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కు తెలిపారన్నారు. ఇదే సహకారం కేంద్ర ప్రభుత్వం అందిస్తే రాష్ట్రాన్ని దేశానికే ఆస్థిగా ముఖ్యమంత్రి తీర్చుదిద్దుతామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు వలన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచటంతో పాటు గతంలో కంటే రెండు గంటల ముందుగానే ఇంటి వద్దకే అందించటం జరుగుతుందన్నారు. అన్నా క్యాంటీన్లు ప్రారంభించటంతో పాటు, భూ యజమానలుకు ఇబ్బందిగా ఉన్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో గుంతలు రహిత రహదారులుగా తీర్చిదిద్దటానికి రూ. 1100 కోట్లు కేటాయించటం జరిగిందని, పల్లె పండుగలో భాగంగా రూ.5000 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజలందరూ మెచ్చుకునేలా పరిపాలన అందిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ శాసన సభ్యులుగా ఉండటం ఇక్కడ ప్రజల అదృష్టం అన్నారు. రాజకీయలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించటంతో పాటు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రివర్గం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చిర్రావూరులో భవనం నిర్మించి పశువుల ఆసుపత్రి మంజూరు చేయలేదని, ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి ఇక్కడ పశువుల ఆసుపత్రి మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం, ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనభాకు అనుగుణంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, పశువుల ఆరోగ్య సంరక్షించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం పది రోజులు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పశువుల వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. పశుపోషణను ప్రోత్సహించేందుకు పీఎంజీఈపీ పథకంలో ఎంఎస్‌ఎంఈ లకు పశువుల కొనుగోలుకు డీఆర్డీఏ ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్ మాట్లాడుతూ పాడి పరిశ్రమలోని రైతులకు మేలు కలింగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,200 గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను జనవరి 20 నుంచి పదిరోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలోని పశు సంవర్ధక సంచాలకుల నుంచి అన్ని స్థాయిలో అధికారులు , వైద్యులు, సిబ్బంది వైద్యశిబిరాల్లో అందుబాటులో ఉండి పశువులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గొర్రెలు, గేదెలకు నట్టల నివారణ వ్యాక్సిన్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా అందించటానికి ప్రతి సంవత్సరం నాలుగు సార్లు పశు వైద్య శిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. వైద్య శిబిరాల్లో వాక్సినేషన్లతో పాటు గొర్రెలు, మేకలు, గేదేలు, ఆవులు కోళ్ళ లో ఆరోగ్య సమస్యలు గుర్తించటానికి వైద్య పరీక్షలు, పెర్టిలిటీ సమస్యల పరిష్కారంకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. పశుపోషకులకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులు పశు విజ్ఞానంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. పశు మరణాలను తగ్గించటానికి వ్యాక్సిన్లు, వ్యాదినిరోధక టీకాల క్యాలెండర్ ను రూపొందించి ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోపశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, వ్యాధినిరోదక టీకాలు, మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. పశు పోషకులను ప్రోత్సహించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకల నిర్మాణానికి, పశు దాణ సాగుకు నిధులు అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరక్టర్ డా. బి దామోదర్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం చైర్మన్ నందం అబద్దయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్లు డా. సత్యకుమారి, డా. వెంకట్రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ జెడీఏ డా. ఓ.నరిసింహారావు, డిప్యూటీ డైరక్టర్లు డా. పద్మవతి, డా. కేవీవీ సత్యన్నారయణ, అసిస్టెండ్ డైరక్టర్ డా. డి శ్రీనివాస రెడ్డి, మోహనరావు, మాధవి, సాంబశివరు, తాడేపల్లి మండల పశు వైద్యులు డా. పీవీఆర్ నరేంద్ర రెడ్డి , తహశీల్దారు సీతరామయ్య, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నరకానికి నకలు ఈ రహదారి..!

(మొదటి పేజీ తరువాయి)

నుండి రేవేంద్రపాడు వరకు బహు కష్టతరంగా మా రిందంటూ, ఇటు ఆర్టీసీ బస్సులను నడిపే డ్రైవర్లతో పాటు సొంత ద్విచక్ర వాహనాలు నాలుగు చక్ర వాహనాల యజమానులు ప్రయాణించేందుకు కష్టతరమవుతుందంటూ ఆవేదన చెందుచున్నారు. కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చే బాధ్యతను ఇటు రాజకీయ నాయకులు అటు అధికారులు పట్టించుకోవటం లేదని, గత ప్రభుత్వంలో రోడ్లు చిన్నాభిన్నమయ్యాయి. నాలుగు కిలోమీటర్ల దూరంగానున్న రహదారిని మెరుగుపరచు నందున ప్రయాణికులు పలు అవస్థలు పడుతున్నామని తక్షణమే, ఈ రోడ్డు పై నాలుగు కంకర రాళ్లు నాలుగు బొచ్చెలు ఇసుక నాలుగు బొచ్చెలు సిమెంట్ వేసి తుదిమెరుగులు దిద్దాలంటూ ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు. రాత్రి సమయాలలో రహదారిపై ప్రయాణించే సమయాలలో ద్విచక్ర వాహనాల యజమానులు ఎల్ఈడి బల్బులను వేయడంతో, రహదారిపై ప్రయాణించేందుకు ఎదురెదురుగా వచ్చే వాహనాలను అధిగమించే సమయాలలో భయపడవలసి వస్తుందని, తమ ప్రాణాలను అరచేతులలో పెట్టుకుని ప్రయాణించవలసి వస్తుందని, తక్షణమే ప్రజలు వాహన యజమానులను దృష్టిలో పెట్టుకుని ఈ రహదారికి మోక్షం కల్పించాలంటూ వేడుకుంటున్నారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందిన గాలెయ్య

(మొదటి పేజీ తరువాయి)

మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు,ఉమ్మడి గుంటూరు జిల్లా డియల్ డియే చైర్మన్ లగడపాటి వెంకట్రావు,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముంద్రు సుబ్బారావు సన్మానించారు.

## దుర్గిలో మొదలైన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు





**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామి వారి 71వ తిరునాళ్ల మహెూత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పల్నాడు ప్రాంతంలో మాచర్లలోని రవితేజ మల్టీస్పెషాలిటీ హాస్పిటలోని వైద్యనిపుణులు డా,,గోనుగుంట్ల శ్రీకాంత్ మఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు పళ్ళ విభాగంలో మొత్తం 6జతల ఎడ్లు పాల్గొన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా జూవ్వాజి.మేఘనాథ్ నాయుడు, మాదాల గ్రామం, ముప్పాళ్ల మండలం, పల్నాడు జిల్లాకు చెందిన జూవ్వాజి మేఘనాథ్ నాయుడు ఎడ్లు జత 3750 అడుగులు లాగి ప్రధమ స్థానంలో నిలిచాయి. ముపర్తి నవీన్, తక్కెళ్లపాడు గ్రామం పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా వారి జత 3645 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలిచాయి.

## చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

**రూ.5.65 లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు స్వాధీనం**

**వివరాలను వెల్లడించిన లా అండ్ ఆర్డర్ ఏఎస్పీ ఏటీవీ రవికుమార్**




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తాడేపల్లి ప్రాంతంలోని వివిధ నివాస గృహాల్లో సూరికి పాల్పడుతున్న ఓ నిందితుడిని తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లా అండ్ ఆర్డర్ ఏఎస్పీ ఏటీవీ రవికుమార్ సీఐ కళ్యాణ్ రాజు లు వివరాలను వెల్లడించారు. తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన షేక్ హుస్సేన్ గత కొంతకాలంగా నివాస గృహాల్లో చోరీలకు పాల్పడుతున్నాడు. ఈ నేపథ్యంలో మణిపాల్ ఆసుపత్రి సమీపంలో చెన్ను అనుమానాస్పదంగా తిరుగుతున్న హుస్సేన్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు స్టేషన్ కు తరలించారు. పోలీసుల విచారణలో ఐదు చోరీ కేసుల్లో చిక్కుముడి వీడింది. నిందితుని వద్ద నుంచి 82 గ్రాముల బంగారం, 70 గ్రాముల వెండి వస్తువులు, రూ.25వేల నగదు మొత్తం కలిపి రూ.5.65లక్షల విలువ చేసే బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కళ్యాణ్ రాజు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ జె.శ్రీనివాసరావు, సిబ్బంది ఎం సురేష్, వి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 15 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.
అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.
సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 48 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 7, అకౌంట్స్ విభాగం 5, ఉపా సెల్ విభాగానికి సంబంధించి 4 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, మేనేజర్ బాలాజీ బాషా, ఆర్ఓలు పాల్గొన్నారు.

# ‘కాంట్రాక్ట్‌కు నియోజకవర్గం’

- నా ఐదు సంవత్సరాల పరిపాలనను ఈ ఏడు మాసాల పాలనను ప్రజల భేరీజు వేసుకోవాలి
- సుధీర్ భార్గవ్ రెడ్డికి నా పూర్తి సహకారం ఉంటుంది.
- మాజీ మంత్రి అంబటి రాంబాబు.



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**
"రోడ్లు, భవనాల నిర్మాణాలను కాంట్రాక్టుకు ఇవ్వడం మనం చూసి ఉంటాం. అదేంటో నియోజకవర్గాన్ని ఒక వ్యక్తికి కాంట్రాక్టుకు ఇచ్చిన దుస్థితి ఇక్కడే కనిపి స్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు అంబటి రాంబాబు తీవ్రంగా విమర్శించారు. సత్తెనపల్లి పట్టణ కార్యాలయంలో సోమవారం నియోజక వర్గ సమన్వయకర్తగా డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి బాధ్యతల స్వీకరణ, పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న యువ వైద్యుడు డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అంబటి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఏ పని చేయాలన్నా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఒక కాంట్రాక్టర్ అయిన దరువూరి నాగేశ్వర వద్దకు పంపిస్తున్నారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాల వైయస్సార్సీపి పరిపాలనను, ఈ ఏడు మాసాల స్థానిక పాలన ఎలా ఉందో ప్రజలు భేరీజు వేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పాలన "క్యాష్ కొట్టు గిఫ్ట్ పట్టు" అన్న చందంగా సాగుతోందని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు కుటుంబం నాటకాలు ఆడుతోందని, లోకేష్ను ఉప ముఖ్య మంత్రిగా చేసి రాష్ట్రాన్ని సర్వనా శనం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు . పేద వర్గాల విద్యాభివృద్ధికి దోహ దపడే అమ్మ ఒడి ఇయ్యలేకపోయాడు. పిల్లల్ని కనండి, కనండి అంటున్నాడు.. కంటే వారి బాధ్యత ఎవరు భరించాలని ప్రశ్నించారు. సుధీర్ భార్గవ్ రెడ్డి సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయన కు నా పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈసారి నియోజవర్గం నుండి భార్గవరెడ్డిని గెలిపించి అసెంబ్లీకి తీసుకువచ్చే బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వేదికపై నియోజకవర్గ సమన్వయ కర్త డా. గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, గుంటూరు ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు పదాల శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యమే ప్రభుత్వ ధ్యేయం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**
సంపూర్ణ పారిశుద్ధ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు.
సోమవారం మండల పరిధిలోని అనమర్లపూడి గ్రామంలో గుంటూరు డయాసిస్ సోషల్ సర్వీస్ %డ% వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన 50 ఫ్యామిలీ మరుగుదొడ్లను ప్రారంభించారు.
కార్యక్రమంలో ఫాదర్ ఉన్నం కిరణ్, ఫాదర్ జ్యోతి రాజు, టిడిపి పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డ్ నెంబర్లు, బూత్ కన్వీనర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపట్టాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, విస్తరణ పూర్తి అయిన ప్రాంతంలో రోడ్ నిర్మాణ పనులను తక్షణం ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ విస్తరణ పనులను, పట్టాభిపురం మస్టర్ పాయింట్, దుర్గా నగర్ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత చుట్టగుంట సెంటర్ నుండి కంకరగుంట ఆర్యుబి వరకు చేపట్టిన ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించి, పనుల జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పలు ఫిర్యాదులు అందినా పనులు వేగవతం చేయకపోవడంపై ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి నెలాఖరులోపు రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు కూడా పనుల్లో జాప్యం లేకుండా చేయాలన్నారు. పట్టాభిపురం ప్రజారోగ్య విభాగ మస్టర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసి, కార్మికుల, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. మెరుగైన పారిశుధ్యం చేపట్టడానికి ఇన్స్పెక్టర్ల వారీగా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, అందుకు తగిన మౌలిక పనిముట్లను అందిస్తామని తెలిపారు. ముందస్తు సమాచారం లేకుండా సెలవులు తీసుకోవడానికి వీలులేదని, ప్రతి సెలవు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులపై ఆవులు ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, వార్డ్ లవారీగా ఆవులను పట్టుకొని, జిఎంసి గోశాలకు తరలించాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. అనంతరం దుర్గా నగర్ లో బీహార్, శ్రీకాకుళం నుండి కార్మికులను తీసుకొచ్చి, వారికి కనీస మౌలిక వసతులు కల్పించకుండా రేకుల షెడ్లలో అధిక సంఖ్యలో ఉంచడం గమనించి, తక్షణం ఆయా షెడ్ ల నిర్వహకులకు నోటీసులు జారీ చేసి, నిబంధనల మేరకు అనుమతి తీసుకోకుండా నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.పర్యటనలో ఏసిపి వెంకటేశ్వరరావు, డిఈఈ మధుసూదనరావు, ఆర్ఓ రెహ్మాన్, కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రేపు సిబార్‌లో ఉచిత దంత వైద్య శిబిరం

## కళాశాల డీన్ డా.ఎల్ కృష్ణ ప్రసాద్



**పెదకాకాని మేజర్ న్యూస్ :**
తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో బుధవారం ప్రోస్తోడాంటిక్స్ డే సందర్భంగా పేదలకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సిబార్ కళాశాల డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా పూర్తిగా, పాక్షికంగా పళ్ళు లేని వారికి తీసి పెట్టుకునే పళ్ళ సెట్టు ఉచితంగా కట్టబడునని తెలిపారు. దీని కొరకు ఈనెల 22 నుంచి 24 వరకు ఉ.గం 9 నుంచి సా. గం.4 వరకు సిబార్ దంత వైద్య కళాశాలలో కట్టుడు పళ్ళు విభాగంలో పేరు నమోదు చేసుకోవాలని, ఈ అవకాశం పూర్తిగా, పాక్షికంగా పళ్ళు లేని వారికి మాత్రమేనని తెలిపారు. వివరాలకు డా. జి.ఫణికృష్ణ 8688893043, డా.నాగ ఫణీంద్ర 8301932833 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# అపన్నులకు కొంగుబంగారంగా సీఎం సహాయనిధి : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్**



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జీవీరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ని ఆపన్నుల పాలిట కొంగుబంగారంగా మార్చారని అన్నారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అడిగిందే తడవుగా అవసరంలో ప్రతిఒక్కరికీ పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందుతూ ఉండడమే అందుకు నిదర్శనమన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇద్దరికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. బొల్లాపల్లి మండలం మేళ్లవాగుకు చెందిన జొన్నలగడ్డ పేరమ్మకు రూ.85 వేలు, ఈపూరు మండలం వనికుంట వాసి బచ్చనబోయిన వెంకటేశ్వర్లుకు రూ.50 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆపత్కాలంలో వారికి అండగా నిలుస్తోందన్నారు. కొత్త సంవత్సరం తొలి రోజు 1,600 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.24 కోట్లు విడుదల చేసే ఫైల్ పై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని. 6 నెలల్లోనే డిసెంబర్ 31 వరకు 7, 523 మందికి రూ.100 కోట్ల మేరకు సాయం చేశారని గుర్తు చేశారు.

# లారీ గుద్దుకొని నెలకొరిగిన 7విద్యుత్ స్తంభాలు

- మరమ్మతులకు నోచుకున్న 2 ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు
- దగ్గరుండి మారమ్మత్తు పనులు చేపట్టిన కార్పొరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్ చిష్టి.



**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని12 వ డివిజన్లో సోమవారం తెల్లారి జామున 7గంటలకి గల కమర్షియల్ వెహికల్ లారీ ఢీకొన్న కారణంగా7 విద్యుత్ స్తంభాలు 2 కరెంట్ ట్రాన్స్ఫారం, 11 . కెవి. కేబుల్ డ్యామేజీ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక వ్యాపారులు వారి వ్యాపార సంస్థలకు విద్యుత్ అంతరాయం ద్వారా చాలా ఇబ్బంది పడు తున్నామన్న సమాచారం తెలుసుకున్న వెంటనే 12వ డివిజన కార్పొరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్ చిష్టి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎవరికీ ప్రమాదం లేదని తెలుసుకున్న వెంటనే స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లారీ గుద్దిన ప్రమాదంలో జరిగిన నష్టం విద్యుత్ విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫారాలు తూర్పు నియోజకవర్గ పెద్దలకు తెలియపరచిన మరుక్షణమే సంబంధిత అధికారులను సమ న్వయం చేసుకొని విద్యుత్ పునరుద్ధరణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఆ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫారం నూతనంగా వేయించాలని, స్థానిక వ్యాపార ఇబ్బందుల దృష్టిలో ఉంచుకుని సత్వరమే పనులు చేపట్టాలని 12 డివిజన్ కార్పొరేటర్ షేక్ ఖాజా మొయినుద్దీన్ చిష్టి విద్యుత్ అధి కారులకు విజ్ఞప్తి చేశారు.

# ఏఎన్ యు దూరవిద్యా కేంద్రం డిగ్రీ కోర్సుల ఫలితాలు విడుదల

**ఏఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ గతేడాది అక్టోబర్/ నవంబర్ నెలల్లో నిర్వహించిన పలు డిగ్రీ కోర్సుల ఫలితాలను విడుదల చేసినట్లు దూరవిద్య పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయిద్ జైన్ లాబ్దిన్ తెలిపారు. ఫలితాలను సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఏ నాలుగవ, ఐదవ సెమిస్టర్, బీకాం (జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్), 4,5 సెమిస్టర్లు, బి బి ఏ కోర్సుల 4,5 సెమిస్టర్ల రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జైన్ లాబ్దిన్ మాట్లాడుతూ ఫలితాలు విడుదలైన కోర్సులకు సంబంధించి రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఫిబ్రవరి 3వ తేదీలోగా ఒక్కొక్క పేపర్ కు 770 రూపాయలు చెల్లించి, దరఖాస్తులను దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి అందేలా పంపాలని సూచించారు. దూరవిద్య ఫలితాలను వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం
- డాన్ బోస్కో స్కూల్ లో విద్య, వైజ్ఞానిక ప్రదర్శన
- ఆకట్టుకున్న ఎక్స్ పో





**మంగళగిరి, మేజర్ న్యూస్:**

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలని, అందుకు ఇటు వంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహా చలం అన్నారు. మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బోస్కో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చైనీస్ పజిల్, హైడ్రోజన్ ట్రైన్, మెట్రో ట్రైన్, రాత్రి పగలు ఏ విధంగా జరుగుతాయని తెలియజేసే పరికరం వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ సింహాచలం మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థిలోను ఏదో ఒక సృజనాత్మకత దాగి ఉంటుందని, దానిని ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థిని విద్యార్థులలో మాతృభాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. తెలుగు భాష అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డాన్ బాస్కో ప్రిన్సిపాల్ ఫాదర్ చినబాబు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై వారిచేతనే కొన్ని పరికరాలు తయారు చేయించి వారి మదిలో ఆయా అంశాలు నిలిచిపోయే విధంగా చేసేందుకు వైజ్ఞాని ప్రదర్శన దోహదం చేస్తుందన్నారు. పిల్లల్లో దాగిఉన్న క్రియేటివిటీ వెలికి తీయడానికి ఈ ప్రయత్నం అన్నారు. టీచర్ల సహకారంతో ఈ ఎక్స్ పో కొనసాగుతుందని, సుమారు 500 మంది విద్యార్థులు ఎక్స్ పో లో పాల్గొని తమ ప్రతిభ పాటవాలతో తమలో దాగివున్న సృజనా త్మకత తీరును వెలిబుచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ జోస్, ఫాదర్ మర్రెడ్డి, ఫాదర్ జోసఫ్ లతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పశువులు చనిపోతే 21రోజుల్లోనే బీమా పరిహారం: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**



నడిగడ్డలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ప్రారం భించిన చీఫ్ విప్ జీవీరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశువులు చనిపోతే 21 రోజుల్లోనే పాడి రైతులు, జీవాల పెంపకందారులకు బీమా పరి హారం అందిస్తున్నామని తెలిపారు చీఫ్ విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది కాబట్టే పశుపోషకులకు ఆపన్న హస్తం అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తోందని, పశువులు, జీవాలకు గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతీ గ్రామా నికి 2గోకులాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. వినుకొండ మండలం నడిగడ్డలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఆవులు, గొర్రెలకు స్వయంగా టీకాలు వేశారు. గోకుల షెడ్లు, బహువార్షిక పశు గ్రాస క్షేత్రాలు, పశు బీమా, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం తదితర పథకాలపై రైతులకు పశు సంవర్ధకశాఖ అధికారులు, వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 31 వరకు గ్రామాల్లో నిర్వహిస్తు న్న ఉచిత పశు ఆరోగ్యశిబిరాలను రైతులు, పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులకు వైద్యం, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారన్నారు. గోపాల మిత్రలకు జీతాలు కూడా ఇవ్వలేదని, ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతులు ఎలాంటి బీమా చెల్లించకుండానే పశు బీమా అందించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద రైతులు బీమాలో 20 శాతం చెల్లిస్తే 80% చెల్లించడానికి ఎన్డీఏ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ రాష్ట్రవ్యాప్తంగా 24 వేల గోకులాలు మంజూరు చేశారని, ఇప్పటికే 12,500 గోకులాలు ప్రారంభించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక్క గోకులం ఇవ్వకపోగా గత తెదేపా హయాంలో నిర్మించిన వాటికి కనీసం బిల్లులు కూడా చెల్లించలేదన్నారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. పశు సంపద, పశువులపై ఆదాయాన్ని పెంచడంతో పాటు గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో మాంసం పరిశ్రమను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని జీవీ ఆంజనేయులు తెలిపారు.

## మార్చురీలో గుర్తుతెలియని మృతదేహం

♦ గుర్తు పట్టినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించండి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద గుర్తుతెలియని వ్యక్తిని స్ట్రెక్చర్ పై వదిలి వెళ్ళిన ఘటనలో సదరు వ్యక్తి మరణించి ఉన్నాడని వైద్యాధికారులు ధ్రువీకరించిన మేరకు మృతదేహాన్ని మార్చ్రిలో ఉంచినట్లు కొత్తపేట పోలీసులు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సుమారు 55 సంవత్సరాలు కలిగిన ఊరు, పేరు, చిరునామా తెలియని పురుషుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుంటూరు జి జి హెచ్ క్యాజువాలిటీ రూము ఎంట్రన్స్ వద్ద స్ట్రెక్చర్ బల్ల పై వదిలి వెళ్లినట్లుగా జిజిహెచ్ వైద్యులు చెప్పడం జరిగిందన్నారు. స్ట్రెక్చర్ పై ఉన్న మృతదేహాన్ని జిజిహెచ్ సెక్యూరిటీ సూపర్వైజర్ మల్లికార్జున రావు చూసి డ్యూటీ డాక్టర్ కి చూపించగా డ్యూటీ డాక్టర్ సదరు మృతదేహాన్ని పరిశీలించి ది 18. 01.2025 వ తేదీ మధ్యాహ్నం 03:36 గంటల సమయంలో సదరు గుర్తుతెలియని వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. జిజిహెచ్ క్యాజు వాలిటీ డాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మృతదేహమును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరిచామని, సదరు మృతురాలి ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వెంటనే గుంటూరు టౌన్ నందలి కొత్తపేట పోలీసు వారికి సమాచారం తెలిపి తీసుకువెళ్ల వచ్చుని పోలీసులు చెప్పారు. కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఉన్న 08632221815, 8688831320 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## అంతర్ రాష్ట్ర బైకు దొంగ పులి రమేష్ అరెస్టు

♦ 5 బైకులు స్వాధీనం.. ♦ నిందితుడిపై 52 కేసులు ..

♦ నగరంపాలెం సి.ఐ యం. నజీర్..



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**

నగరంలోని దేవాపురం 2 వ లైను నివసిగా ఉంటూ అంతరాష్ట్ర స్థాయిలో బైకు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు పులి రమేష్ ను అరెస్టు చేసినట్లు నగరంపాలెం పోలీసులు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ది. 05.01.2025 న ఫిర్యాది సురేష్ తన మోటారు సైకిల్ ని తన ఇంటి ముందు పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లి నిద్రపోయి మరుసటి రోజు ఉదయం చూసేసరికి తన బండి పార్క్ చేసిన చోట లేదని ఎవరో గుర్తు తెలియని దొంగలు తన మోటారు సైకిల్ ని దొంగిలించుకు పోయినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంపాలెం యస్.ఐ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే మరో రెండు బైకులు దొంగతనం జరిగినవని ఫిర్యాదులు అందాయని వెల్లడించారు.సదరు దొంగతనాల కేసులను చాలెంజ్ గా తీసుకున్న గుంటూరు జిల్లా అడిషనల్ యస్.పి (క్రైమ్స్) సుప్రజా ఆధ్వర్యంలో సి.సి.యస్ పోలీసుల సహకారంతో నగరంపాలెం పోలీసువారితో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి నేరం జరిగిన ప్రదేశంలో నూ, ఇతర ప్రదేశాలలో ఉన్న సుమారు కొన్ని వందల సి.సి కేమారాలను పరీక్షించి, అనేక మందిని విచారించినట్లు వారు తెలిపారు. పాత నేరస్తుల కదలికల పై నిఘా పెట్టి, దొంగలను పట్టుకొనుటకు గుంటూరు జిల్లా యస్.పి ప్రవేశ పెట్టిన థంబ్ ప్రింట్ స్కానర్ ద్వారా పై ముద్దాయిని గుర్తించి ఆదివారం నగరంపాలెం పోలీసులు ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడి వద్ద నుండి 5 బండ్లను రికవరీ చేశామన్నారు. సదరు విచారణలో భాగంగా ముద్దాయి పై గుంటూరు, ఇతర జిల్లాల్లో అనేక పోలీసు స్టేషన్ లలో 52 కేసులు ఉన్నట్లుగా గుర్తించినట్లు నగరంపాలెం పోలీసులు వెల్లడించారు. ఆ కేసులలో ముద్దాయిని పట్టుకుని మోటారు వాహనాలను సీజ్ చేయటంలో ప్రతిభ కనబరిచిన నగరంపాలెం పి.యస్ సి.ఐ యం. నజీర్ ని, యస్.ఐ షేక్ సలాం ను, వారి సిబ్బందిని గుంటూరు జిల్లా యస్.పి సతీష్ కుమార్ అభినందించారు.

## అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సాయికుమార్

విజిలెన్స్, ఏసీబీ అధికారులు అక్రమ కట్టడాలలో అధికారుల పాత్ర పై విచారించాలి





**గుంటూరు మేజర్ న్యూస్:**

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ కట్టడాలపై నగర పాలక సంస్థ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తుంటే మరికొన్నిచోట్ల అనుమతులు లేకుండా అదనపు గదులు, పోర్షన్లను నిర్మిస్తున్నారు. నష్టపోయిన బాధితుల ఫిర్యాదుల పైన కూడా అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో



గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం కమిషనర్ పులి శ్రీనివాసులు నిర్వహించే డయల్ ఎవరు కమిషనర్, గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేస్తున్నారు. దీంట్లో భాగంగానే సంగడిగుంటకు చెందిన సాయి కుమార్ కు చెందిన స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమణ చేసి పీకల వాగు స్థలాన్ని మరికొంత ఆక్రమించి సరైన అనుమతులు లేకుండానే అక్రమంగా అపార్ట్మెంట్ నిర్మిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మూడు సంవత్సరాల నుంచి పలుమార్లు జీఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని కమిషనర్ పులి శ్రీనివాసులు ముందు బావురు మన్నాడు. కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలకు అనుమతులు లేకపోయినా నిర్మాణదారులకు డబ్బులు తీసుకొని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నిజాయితీగా వ్యవహరించి ఉంటే తన స్థలం ఆక్రమణకు గురయ్యేది కాదని, అలాగే పీకల బాగా స్థలం కూడా కబ్జాకు గురయ్యేది కాదని స్పష్టం చేశారు. ఆక్రమణలకు సంబంధించిన ఆధారాలను కమిషనర్ కు అందజేశారు. గుంటూరులో పలు అక్రమ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్న బిల్డర్స్‌తో కుమ్మక్కైన టౌన్ ప్లానింగ్ అధికారులు వారికి ఊతమిస్తున్నారన్నారని ఆరోపించారు. అక్రమ కట్టడాలపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలి.ప్రభుత్వానికి రావలసిన పన్నులు, బకాయిలు రాకుండా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ వందల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి అక్రమ కట్టడాలు చేపడుతున్న బిల్డర్ల పైన, సహకరిస్తున్న నగర పాలక సంస్థ అవినీతి అధికారుల పైన వెంటనే విజిలెన్స్,ఏసీబీ వారు తనిఖీలు చేసి బాధితులకు న్యాయం చేయాలని సంగడిగుంటకు చెందిన సాయి కుమార్ మీడియా ముఖంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా నగరంలో నిర్మిస్తున్న పలు అక్రమ కట్టడాలను గుర్తించి కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అవినీతి అధికారులకు వత్తాసు పలక రాదని విజ్ఞప్తి చేశారు.

## 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాలు సందర్భంగా ఎంవిఐ సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెనుఅని సూచించారు. మానవ జీవితానికి ఉన్నది ఒకటే ప్రాణం, ఒకటే తల దాన్ని దృష్టిలో పెట్టుకొని హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, మద్యం తాగి వాహనాలు నడపటం కఠినమైన నేరం అతి నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం అని సూచించారు. ఈ సందర్భంగా యూనిట్ ఆఫీస్ నుండి, పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్ వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు.

## ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్టణంలో తహసీల్దారు వారి కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం జరుగుతుందని, ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆహారానికి ఎంతో రుచి కరంగాను, ఆరోగ్యానికి ఎంతో మేలు కారంగాను ఉంటాయి. మహిళలు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన ఆహారం తినాలని మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సోమవారం కూడా పిడుగురాళ్ల ఎమ్మార్వో ఆఫీస్ వద్ద అనేక రకాల ప్రకృతి వ్యవసాయఉత్పత్తులు స్టాల్ లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటున్నాయని వారు తెలియజేయడం జరిగింది. కాబట్టి ప్రజలందరూ ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకొని మంచి ఆహారం తిని ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందువచ్చు , అలాగే రైతులు కూడా ఈ విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అందరికి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందజేయడానికి ముందుకు వస్తున్నారు. ఈరోజు స్టాల్ దగ్గర హాజరు కావడం జరిగింది. ఆఫీసులో కేడర్ మోడల్ లోని కూరగాయలు, ఆకుకూరలు గుత్తికొండ నుండి తీసుకుని వచ్చి వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరిగినది. బాజీ బాబు, ఐసీఆర్ పి యస్ పురుషోత్తం, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# 23,24,25 తేదీల్లో నాజ్ సెంటర్ రిజర్వాయర్ పరిధిలో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలోని 3 వంతెనల వద్ద సంగంజాగర్లమూడి నుండి నాజ్ సెంటర్ రిజర్వాయర్‌కి త్రాగునీటి సరఫరా జరిగే 700ఎంఎం డయా సిఐ పైప్ లైన్ మరమత్తు పనులను ఈ నెల 23(గురువారం) ఉదయం సరఫరా అనంతరం చేపట్టడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని, పనుల వలన 23 (గురువారం) ఉదయం నుండి 25 (శనివారం) ఉదయం వరకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పైప్ లైన్ మరమత్తు పనుల వలన నాజ్ సెంటర్ (ఎల్ఎల్ఆర్) రిజర్వాయర్ పరిధిలోని పొత్తూరివారి తోట, గుంటూరువారితోట, కొత్తపేట, రాజాగారితోట, సాంబశివరావు తోట, రామిరెడ్డితోట, ప్రకాష్ నగర్, రైల్ పేట, గణేష్ రావు పేట, అహ్మద్ నగర్, శీలంవారి వీధి, లాలాపేటలో కొంత ప్రాంతం, పట్నంబజార్ లోని కొంత ప్రాంతం, చౌత్ర సెంటర్ లోని కొంత ప్రాంతం, ఏటుకూరు మెయిన్ రోడ్, చిన్న బజార్ లోని కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని, తిరిగి 25 సాయంత్రం పాక్షింగా, 26వ తేదీ నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకొని, నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు.

# కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు

- తొమ్మిదవ రోజు విజయం సాధించిన విశాఖపట్నం, చిత్తూరు జట్లు

**మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్ :**

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతరాజతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు తొమ్మిదవ రోజు కొనసాగాయి. సోమవారం విశాఖపట్నం వర్సెస్ ప్రకాశం మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం జట్టు 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. విశాఖపట్నం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. నిర్ణిత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి గాను 184 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు 17.4 ఓవర్లలో 121 పరుగులు చేసి పరాజయం పాలైంది. 2.4 ఓవర్లలో 10 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసిన ధీరజ్ లక్ష్మణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు. చిత్తూరు వర్సెస్ కడప మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. చిత్తూరు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. 18.4 ఓవర్లలో 199 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 17.3 ఓవర్లలో 148 పరుగులు చేసి ఓటమి చెందింది. 43 బంతుల్లో 74 పరుగులు చేయడంతో పాటు 3.3 ఓవర్లలో 37 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసిన కె దినేష్ వర్మ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.




# ఇంగ్లీషు విద్యను ప్రభుత్వ విద్యాలయాల్లో కొనసాగించాలి..



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

సమాజంలో అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి జ్ఞాన వెలుగులు నింపే శక్తి ఒక విద్యకే ఉంటుంది. దేశం, ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న సమస్యలకు, సవాళ్లకు విద్యా ద్వారానే సంపూర్ణ పరిష్కారమని మేధావులు, మెజార్టీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారని పల్నాడు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దాదిన బోయిన ఏడుకొండలు, కాపర్తి మహమ్మద్ నూర్.వేల సంవత్సరాలుగా చదువుకు దూరం కాబడిన శ్రామిక వర్గాలు నేడు అరకొర చైతన్యంతో విద్యపై మక్కువ పెంచుకుంటున్నారు. విద్య లేనందువల్లే జీవితాలు దుర్భరమవుతున్నాయి. అంతర్జాతీయ కరణలో భాగంగా నేడు విశ్వమంతా క్షేమంగా మారిన నేపథ్యంలో భాష పరంగానే ప్రపంచంలో అనుసంధానం కాగలము. ఈ క్రమంలో ఇంగ్లీష్ మీడియం విద్య ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. మన రాష్ట్రంలోనే ప్రభుత్వ విద్యాలయాల్లో చదువు తున్న విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యను సంపూర్ణంగా అభ్యసించకపోతే అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారు. ప్రపంచానికి అనుసంధానించే భాష ఇంగ్లీష్ . ఎంతోకాలంగా మేధావులు, పూలే, అంబేద్కరిస్టులు, సామాజిక శాస్త్రవేత్తలు, అణగారిన ప్రజల అభివృద్ధిని కోరుకుంటున్నా వారందరి విజ్ఞప్తి, వెనుకల మేరకు భాగంగానే ఇంగ్లీష్ మాధ్యమమును ప్రవేశపెట్టారు. కావున పేద, శ్రామిక వర్గాల విద్యార్థుల ఎడల తమరు దయవుంచి ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రభుత్వ విద్యాలయాల్లో సంపూర్ణంగా కొనసాగించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి పంపిస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# రామలింగేశ్వరాలయం, ఘాట్‌రోడ్డు పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటాం: జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్**

రామలింగలేశ్వరాలయం, ఘాట్ రోడ్ పూర్తికి పాత కమిటీ, ఔత్సాహికులతో జీవీ సమీక్ష వినుకొండ కొండపై రామలింగలేశ్వరాలయం, ఘాట్ రోడ్ పూర్తిచేసి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రెండింటికి కావాల్సిన నిధులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి దేవస్థానం నూతన కమిటీ ఏర్పాటుకు సోమవారం ముందడుగు పడింది. కొండపైన రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం, ఘాట్ రోడ్ పూర్తికి పాత కమిటీ, ఔత్సాహికులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేవాలయ నిర్మాణానికి రూ.2 కోట్లు, ఘాట్ రోడ్ నిర్మాణానికి పూర్తయ్యే వరకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 2018 డిసెంబర్ 30న రామలింగేశ్వరస్వామి ఘాట్ రోడ్డు కమిటీ పనులు ప్రారం భించిందని, వాటిని కొనసాగిస్తూ, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తూ ఆలయ పునర్నిర్మాణం, ఘాట్‌రోడ్డు.. ఈ రెండు కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. భక్తుల మనోభా వాలతో పాటు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ బాసిల్లేందుకు ఈ రెండు కీలక ప్రాజెక్టులు ముఖ్యమన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

# రూ.9 లక్షల 24 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

-మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన గౌస్ బాషా కుటుంబ సభ్యులు



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :**

నియోజకవర్గంలోని ప్రజలు కష్టకాలంలో ఉంటే తక్షణ మే స్పందించి మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన షేక్ గౌస్ బాషా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందారు. అతడి ఆర్థిక ఇబ్బందులను ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి గౌస్ బాషా పరిస్థితిని వివరించారు. దీంతో సీఎం చంద్రబాబు నాయుడు రూ. 9,24,724 లను సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు చేయించారు.

మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సోమవారం నాడు మంజూరు పత్రాలు అందజేశారు. లక్షల విలువైన చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు గౌస్ బాషా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, మాదాల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, నడపన దుర్గారావు,షేక్ సర్వర్, మొద్దుకూరి రమేష్, షేక్ బాజీ షాహిద్, కొడవలి ఆనంద్,మొగల్ లాలా బెగ్, జవ్వాది ఆంజనేయులు, ఇసుబ్ వలి, షేక్ మీరా, షేక్ ఖాసీం, కఠారి సాంబయ్య,షేక్ హామీద్,షేక్ మస్తాన్ వలి,షేక్ అహ్మద్,షేక్ బాజీ వలి, షేక్ నేపాల్, షేక్ భాష,షేక్ అమీర్ బెగ్, శరణు విష్ణు,షేక్ మగ్బుల్, శోభన్ బాబు, బొర్రా శ్రీకాంత్, ఓంకార్,షేక్ మౌలాలి, షేక్ బాజీ, గౌస్, కొండూరు నరేంద్ర ,కరిముల్లా, ప్రసాద్, చిన్నా,షేక్ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10 కే 3 వంతెనల

# మరమ్మతులు పూర్తి చేయాలి

రైల్వే శాఖ అధికారులతో కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలోని డొంక రోడ్ 3 వంతెనల వద్ద రైల్వే శాఖ చేపట్టిన నూతన ట్రాక్ ఎక్స్ టెన్షన్ పనులు ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలని, ఇప్పటికే ట్రాఫిక్ రద్దీతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రైల్వే అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ తమ చాంబర్ లో రైల్వే, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, పట్టణ ప్రణాళిక అధికారులతో పనుల పురోగతి, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతేడాది నవంబర్ 25 నుండి డొంక రోడ్ వద్ద 3 వంతెనల మార్గంలో రైల్వే శాఖ ట్రాక్ ఎక్స్ టెన్షన్ కోసం రాకపోకలు నిలుపుదల చేశామన్నారు. ఫలితంగా అరండల్ పేట, శ్రీనగర్, గుంటూరు వారితోట, డొంక రోడ్ తదితర ప్రాంతాల ప్రజలు కొత్తపేట, బస్టాండ్ లకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలో శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభం కానున్నందున పనులను ఫిబ్రవరి 10 నాటికి పనులు పూర్తి చేసేలా రైల్వే ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సదరు ప్రాంతంలో జిఎంసి త్రాగునీటి పైప్ లైన్ షిఫ్ట్, డ్రైన్ పనులను కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఈఈని ఆదేశించారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రధాన సెంటర్లలో సిబ్బందిని నియమించి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ట్రాఫిక్ సిఐ ని ఆదేశించారు.సమావేశంలో రైల్వే ఏడిఎన్ జగన్మోహనరావు, ఎస్ఎస్ఈ వెంకటేశ్వరరావు, జిఎంసి ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ కళ్యాణరావు, ఏసిపి రెహ్మాన్, ట్రాఫిక్ సిఐ సింగయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : అధికారులను ఆదేశించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్ల పరిష్కారంలో సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్న శాఖల అధికారులతో బుధవారం మధ్యాహ్నం సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ,ఆర్ డి ఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 172 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిటిషన్ దారుల దరఖాస్తులను గుణాత్మకంగా పరిశీలించి వారి సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పీటీషన్ల పరిష్కారంలో సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్న శాఖ



అధికారులతో బుధవారం మధ్యాహ్నం సమీక్షించడం జరుగుతుందన్నారు. వారు పరిష్కరించిన పిటీషన్లు గుణాత్మకంగా, సహేతుకంగా ఉందా, లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ లో వున్న పిటీషన్లు ముందుగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 వ తేది నుండి ఫిబ్రవరి 15 వరకు జరుగుతున్నాయని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు వారి సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు ద్విచక్ర వాహనాలు నడిపే సిబ్బంది తప్పని సరిగా హెల్మెట్ ధారణ చేసే విధంగా చూడాలన్నారు. అలాగే శాఖలో ఉన్న సిబ్బందికి సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు కరపత్రాలను అధికారులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సిపిఓ శేషశ్రీ , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , డిఎస్ఓ కోమలి పద్మ, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్ , డిసిఓ వీరాచారి , డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు , జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఎల్ డి యం మహిపాల్ రెడ్డి , ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్ , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


## మణిమాణిక్యం జెస్సీరాజ్ : జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచ స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటి ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అందుకున్న మాత్రపు జెస్సీరాజ్ గుంటూరు జిల్లాకు గర్వకారమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ అన్నారు. రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీత జెస్సీరాజ్‌ను కలెక్టర్ నాగలక్ష్మీ కలెక్టర్‌లోని ఆమె ఛాంబర్‌లో సోమవారం అభినందించారు. చిన్నవసులోనే ప్రపంచ స్థాయి పతకం సాధించి భారత జాతి కీర్తిని జెస్సీ ప్రపంచానికి చాటిందన్నారు. ఇటీవల ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అందుకుని యావత్తు దేశ ప్రజల దృష్టిని మన గుంటూరు వైపు మళ్లించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ పతకాలు సాధించి గుంటూరు ఖ్యాతిని చాటాలని జెస్సీరాజ్‌కు కలెక్టర్ నాగలక్ష్మీ సూచించారు. గుంటూరు జిల్లా డీఎస్‌డీవో నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య
అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.
1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.
www.suryaa.com
పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ – పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## కాటూరికళాకౌసల్యానికి ప్రభుత్వం ప్రోత్సాహం అవసరం

### మహిళా కమీషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి




**తెనాలి, మేజర్ న్యూస్**

భారతీయులకు గర్వకారణమైన పారిశ్రామికవేత్త, సేవా మూర్తి రతన్ టాటా విగ్రహాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దిన కాటూరి ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు అభినందనీయులని ప్రభుత్వం శిల్పకళకు తగుప్రోత్సాహం కల్పించాలని మాజీ మంత్రి, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. మండలంలోని ఆటోనగర్ సమీపంలో ఉన్న కాటూరి ఆర్ట్ గ్యాలరీలో నూతనంగా రూపొందించిన పారిశ్రామికవేత్త రతన్ టాటా నిలువెత్తు ఆకృతులను సోమవారం ఆమె గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళీతో కలిసి ప్రారంభించారు. ఈ కళాత్మక సంపదకు మరింత గుర్తింపు లభించేలా, అమరావతి ప్రాంతంలో కాటూరి వారి శిల్ప శాల ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆ దిశగా ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని, ప్రభుత్వపరంగా గుర్తింపు లభించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ ఆర్ట్ గ్యాలరీ ద్వారా అసాధ్యమైన అంశాలను సుసాధ్యం చేస్తున్న కాటూరి శిల్పులకు అభినందనలు తెలిపారు. శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా తమకు అవకాశాలు లభిస్తే, తెనాలి తో పాటు రాష్ట్రానికి కూడా ఓ గుర్తింపు తీసుకువచ్చేందుకు, విభిన్నమైన కళాత్మక ఆకృతులను తీర్చిదిద్దే విషయంలో తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ గ్యాలరీ తరపున అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో కాటూరి రవిచంద్ర,కాటూరి హర్ష, ఆర్ట్ గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి గా... పార్టీ బలోపేతానికి కృషి

### అట్టహాసంగా భార్గవరెడ్డి బాధ్యతల స్వీకారం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

అందరిలో ఒకరిగా, కార్యకర్తలకు అండగా, వైయస్సార్ అనుచరుడిగా, నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బాధ్యతల స్వీకరణ, పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అంబటి రాంబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయ ప్రవేశానికి అవకాశం కల్పించిన అధినేత జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాను అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయటమే మనందరి లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సత్తెనపల్లి లో 13 ఏళ్లపాటు పనిచేశానని విడదీయరాని బంధం ఉందన్నారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఆదేశాల మేరకు నా స్థానంలో డాక్టర్ సుధీర్ భార్గవరెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నానన్నారు. భార్గవ రెడ్డి వైద్య వృత్తి లో ఉన్నా వీరి కుటుంబం మాత్రం రాజకీయానికి కొత్తేమీ కాదని వివరించారు. భార్గవరెడ్డిని గెలిపించి అసెంబ్లీలో కూర్చోబెట్టాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని కార్యకర్తలకు సూచించారు. భార్గవ రెడ్డికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. అందరినీ కలుపుకుపోయి పార్టీని బలోపేతం చేయాలని భార్గవరెడ్డికి అంబటి సూచించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు ఏఎంసి పూర్వ అధ్యక్షులు నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మండలాల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

పట్టణంలోని, 14వ వార్డ్, రహమత్ నగర్ కి చెందిన షేక్ బాజీ కుమార్తె మరియు షేక్ అబ్బాస్ కుమారుని వివాహానికి హాజరై, నూతన వధూవరులను మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ, తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

నగరంలోని మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఈనెల 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుగుతాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు తెలిపారు.ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయన్నారు.

ఈ సందర్భంగా జరిగే సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారన్నారు. వేడుకలలో దివ్యాంగులకు మూడు చక్రాలు బండ్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం భారీగా ఆత్మీయ విందు జరుగుతుందని, కావున పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని కొత్తపల్లి కోరారు.

## రోడ్డు భద్రతా నియమాలు ప్రజలప్రాణరక్షణ కోసమే ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట మేజర్ న్యూస్

రోడ్డు భద్రతా నియమాలు ఉన్నది మన ప్రాణ రక్షణ కోసమేననే వాస్తవాన్ని వాహనదారులు తెలుసుకోవాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను విధిగా పాటించాలని, ముఖ్యంగా యువత ట్రాఫిక్ రూల్స్ ను నిర్లక్ష్యం చేయడం ఎంత మాత్రం మంచిది కాదని చెప్పారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు విస్మరించడం అంటే, కోరి ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే అవుతుందని మాజీమంత్రి స్పష్టంచేశారు. రోడ్డు పైకి వచ్చి, క్షేమంగా ఇంటికి వెళ్లేవరకు ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల గురించి ఆలోచించాలని ఆయన హితవు పలికారు. నిత్యం జరిగే ఎన్నో రోడ్డు ప్రమాదాలు చూస్తూకూడా, స్వీయనియంత్రణ లేకుండా వాహనాలు నడపటం ఎప్పటికీ, ఎవ్వరికీ మంచిది కాదన్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం ముమ్మాటికీ క్షమించరాని నేరమని ప్రత్తిపాటి చెప్పారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మన జీవితంలో సక్రమంగా నెరవేర్చాల్సిన భాధ్యతలేనన్న విషయం మరువకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం




ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తోందని, ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశించిందని మాజీమంత్రి తెలిపారు. వాహనదారుల భద్రత, క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే, గత ప్రభుత్వం గాలికి వదిలేసిన రోడ్ల నిర్మాణం, మరమ్మతులను చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టిందని మాజీమంత్రి తెలియచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా, భద్రతా నిబంధనలు ప్రజలకు తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించిన ఆటో, జీప్ డ్రైవర్లను పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేవిఎల్.రావు, సిబ్బంది, మరియు పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, యస్. యస్.సుభాని, మద్దూమలా రవి, తదితరులు పాల్గొన్నారు.

## హరినామ సంకీర్తన బృందంచే గీతాలాపన



**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక నెహ్రూ రోడ్ లోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ గోవర్ధన స్వామి,వీర ప్రతాప ఆంజనేయ స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ గుంటూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన బృందం గురువు పెరవలి వంశీకృష్ణ శిష్య బృందం చే గీతాలాపన నిర్వహించారు శుక్రవారం వరకు అమ్మవారికి విశేష కుంకుమార్చన జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీవీఎస్ శాస్త్రి, లక్ష్మీనరసింహారావు, శివ శంకర రాజు, అందె బాలచంద్రమౌళి, మాదాల సాయి హనుమంతరావు, నంది కంటి రామాంజనేయులు పాల్గొనగా సంకీర్తన బృందం మాదాలనాగఅర్చన ,అందె రాజేశ్వరి, తన్మయి తూనుగుంట్లదుర్గా మల్లేశ్వరి,కొప్పురవుఅనిత మాధవి, దంటుశర్వాణి, నందికంటిజయలక్ష్మి, శ్రీపూజిత, కొత్త మాసు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

### లాల్ పురం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన

## గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరు,మేజర్ న్యూస్:**

గుంటూరు లాల్ పురం లోని జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు గల్లా మాధవి సందర్శించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకంలో మెను సరిగ్గా అమలు చేస్తున్నారా లేదా అని పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలో అసంపూర్తిగా వదిలేసిన పనులను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. పాఠశాలలో ప్రధాన సమస్యలైన ఆటస్థలం, మరుగుదొడ్లపై దృష్టి సారిస్తామ న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వయం ప్రభావతి మాట్లాడుతూ వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి చొరవతో పాఠశాలలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆమె తమ యొక్క సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని చెప్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్,బాజీ తదితరులు పాల్గొన్నారు.

